ఈనాడు
గురువారం 14 మే 2020 ■ email: help@eenadupratibha.net
ప్రతిభ

# అంతర్జాతీయ వరి సంవత్సరం ఏది?

## భారత వ్యవసాయం, అనుబంధ రంగాలు

**1.** బ్రిటిష్‌వారు భారతదేశంలో మొదట ఎక్కడ వ్యవసాయ పరిశోధన కళాశాలను ఏర్పాటు చేశారు?
1) పుసా - బిహార్ 2) రాంచీ - ఝార్ఖండ్
3) కటక్ - ఒడిశా 4) న్యూదిల్లీ - దిల్లీ

**2.** కిందివాటిలో వ్యవసాయ రంగంలో ఉండే అనుబంధ రంగాలు ఏవి?
ఎ) వ్యవసాయ పంటల విభాగం బి) పశుగణాభివృద్ధి
సి) మత్స్య సంపద డి) కలప - అటవీసంపద
1) ఎ 2) ఎ, బి 3) ఎ, బి, సి 4) పైవన్నీ

**3.** 2019-20 జాతీయ ఆర్థిక సర్వే ప్రకారం దేశ జీడీపీలో వ్యవసాయ రంగం వాటా సుమారు ఎంత శాతం?
1) 15% 2) 19% 3) 12% 4) 22%

**4.** ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రిసెర్చ్ (ఐసీఏఆర్) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
1) న్యూదిల్లీ 2) భోపాల్ 3) జైపూర్ 4) హైదరాబాద్

**5.** 2015-16 సంవత్సరానికి గానూ 10వ వ్యవసాయ, భూ కమత లెక్కల సేకరణ వివరాలను కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఎప్పుడు వెల్లడించింది?
1) 2017 అక్టోబరు 1 2) 2018 అక్టోబరు 1
3) 2019 అక్టోబరు 1 4) 2018 నవంబరు 1



రచయిత
కె.గోవర్ధన్ రెడ్డి
విషయ నిపుణులు

**6.** దేశంలో 2015-16 లెక్కల సేకరణ ప్రకారం మొత్తం వ్యవసాయ భూ కమతాల వైశాల్యం ఎంత?
1) 157.14 మి.హెక్టార్లు 2) 159.59 మి.హెక్టార్లు
3) 147.14 మి.హెక్టార్లు 4) 157.59 మి.హెక్టార్లు

**7.** భారతదేశంలో విస్తరించిన భూ కమతదారులను రాష్ట్రాలవారీగా అవరోహణ క్రమంలో అమర్చండి.
1) మహారాష్ట్ర, బిహార్, ఉత్తర్‌ప్రదేశ్
2) ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, ఆంధ్రప్రదేశ్
3) ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర
4) ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్

**8.** 10వ జాతీయ వ్యవసాయ గణాంకాల ప్రకారం అత్యధిక భూ కమతాల వైశాల్యం కలిగిన రాష్ట్రాలను వరుస క్రమంలో అమర్చండి.
1) రాజస్థాన్, మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక
2) రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్
3) మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక
4) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక

**9.** దేశంలో ప్రస్తుతం అత్యధిక భూ కమతదారుల సంఖ్యను పెంచిన రాష్ట్రాలు?
1) రాజస్థాన్, కేరళ 2) మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్
3) కర్ణాటక, నాగాలాండ్ 4) మేఘాలయ, తెలంగాణ

**10.** 2015-16 గణాంకాల ప్రకారం సగటు భూ కమతాల పరిమాణం ఎంత?
1) 1.15 హెక్టార్లు 2) 1.12 హెక్టార్లు
3) 1.08 హెక్టార్లు 4) 1.25 హెక్టార్లు

**11.** దేశంలో సగటు భూ కమతదారుల సంఖ్య వరుసగా అత్యధికంగా, అత్యల్పంగా ఉన్న రాష్ట్రాలు?
1) నాగాలాండ్, కేరళ 2) కేరళ, నాగాలాండ్
3) మధ్యప్రదేశ్, సిక్కిం 4) ఉత్తర్‌ప్రదేశ్, సిక్కిం

**12.** గ్రీన్ టీ అత్యధికంగా పండించే రాష్ట్రాలు?
1) పశ్చిమ్ బంగ, హిమాచల్ ప్రదేశ్
2) అసోం, పశ్చిమ్ బంగ 3) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
4) తమిళనాడు, కర్ణాటక

**13.** కింది అంశాల్లో సరైనవి.
ఎ) భారతదేశంలో ప్రతి అయిదేళ్లకు ఒకసారి జంతు, పశుగణాభివృద్ధి గణాంకాల సేకరణ జరుగుతుంది.
బి) దేశంలో మొదటి జంతు సంపద గణాంకాల సేకరణ 1919లో నిర్వహించారు.
సి) 2017లో నిర్వహించిన 20వ జంతు సంపద గణాంకాల సేకరణ వివరాలను 2019 అక్టోబరు 16న కేంద్ర పశుగణాభివృద్ధి శాఖ విడుదల చేసింది.
1) సి 2) బి 3) ఎ, సి 4) పైవన్నీ

**14.** 20వ జాతీయ జంతు సంపద లెక్కల ప్రకారం దేశంలో మొత్తం జంతు సంపద (livestock) ఎంత?
1) 512 మిలియన్లు 2) 535.78 మిలియన్లు
3) 518 మిలియన్లు 4) 548.78 మిలియన్లు

**15.** 2019 సంవత్సరానికి గానూ 20వ జంతు సంపద లెక్కల ప్రకారం జీవులు విస్తరించిన వాటాను పరిశీలించి, సరైన వాటిని గుర్తించండి.
ఎ) పశుసంపద - 35.94% (192.49 మి.)
బి) మేకలు - 27.80% (148.88 మి.)
సి) గేదెలు - 20.45% (109.85 మి.)
డి) గొర్రెలు - 13.87% (74.26 మి.)
ఇ) పందులు - 1.69% (9.06 మి.)
ఎఫ్) ఇతరాలు - 0.23% (1.24 మి.)
1) ఎ, ఎఫ్, సి 2) ఎ, బి, సి, డి
3) సి, డి, ఇ, ఎఫ్ 4) పైవన్నీ

**16.** 2019 సంవత్సరం జంతుసంపద లెక్కల ప్రకారం అత్యధిక పశుగణాభివృద్ధి రాష్ట్రాలు?
1) ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్
2) మధ్యప్రదేశ్, పశ్చిమ్ బంగ
3) బిహార్, ఆంధ్రప్రదేశ్ 4) మహారాష్ట్ర, తెలంగాణ

**17.** దేశంలో కోళ్ల (పౌల్ట్రీ) ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఏయే స్థానాల్లో ఉన్నాయి?
1) 1వ, 2వ 2) 2వ, 3వ
3) 3వ, 4వ 4) 1వ, 3వ

**18.** 2019 లెక్కల ప్రకారం గొర్రెలు అత్యధికంగా ఉన్న మొదటి రెండు రాష్ట్రాలు?
1) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ 2) కర్ణాటక, తెలంగాణ
3) కర్ణాటక, రాజస్థాన్ 4) తమిళనాడు, జమ్మూకశ్మీర్

**19.** పాలను అత్యధికంగా ఉత్పత్తి చేస్తున్న దేశం?
1) భారతదేశం 2) అమెరికా 3) చైనా 4) పాకిస్థాన్

**20.** 2018 కేంద్ర మత్స్యసంపద గణాంకాల ప్రకారం అత్యధికంగా చేపలను ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రాలు?
1) గుజరాత్, కేరళ 2) తమిళనాడు, మహారాష్ట్ర
3) ఆంధ్రప్రదేశ్, పశ్చిమ్ బంగ
4) పశ్చిమ్ బంగ, కేరళ

**21.** అంతర్జాతీయ వరి పరిశోధన కేంద్రం ఎక్కడ ఉంది?
1) మనీలా - ఫిలిప్పైన్స్ 2) బ్యాంకాక్ - థాయిలాండ్
3) కటక్ - భారత్ 4) ఖాట్మాండ్ - నేపాల్

**22.** కిందివాటిని జతపరచండి.

| విప్లవం | సంబంధిత రంగం |
|---|---|
| i) ఎర్ర విప్లవం | ఎ) రొయ్యల ఉత్పత్తి |
| ii) బూడిద విప్లవం | బి) ఆపిల్ పండ్ల ఉత్పత్తి |
| iii) స్వర్ణ విప్లవం | సి) ఎరువుల ఉత్పత్తి |
| iv) ఊదా విప్లవం | డి) మాంసం ఉత్పత్తి |

i ii iii iv — i ii iii iv
1) ఎ బి సి డి 3) డి సి బి ఎ
2) బి ఎ డి సి 4) డి ఎ బి సి

**23.** 2018 ఇండియన్ ఎకనామిక్ సర్వే ప్రకారం దేశ జనాభాలో ఎంత శాతం ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు?
1) 50% 2) 55% 3) 66% 4) 72%

**24.** పశుసంపదలో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉన్న దేశం?
1) బ్రెజిల్ 2) చైనా 3) దక్షిణాఫ్రికా 4) భారత్



అంతర్జాతీయ వరి పరిశోధన కేంద్రం

## పోటీ పరీక్షల ప్రత్యేకం

### ఇండియన్ జాగ్రఫీ

**25.** కిందివాటిలో సరికానిది.
1) రుతుపవన పద్ధతి - పంటలు ప్రధానంగా నాలుగు విధాలుగా పండిస్తారు
2) జైద్ పంటలు - కూరగాయలు, పండ్లు
3) రబీ పంటలు - గోధుమ, బార్లీ, నూనె గింజలు
4) ఖరీఫ్ పంటలు - వరి, జొన్న, మొక్కజొన్న

**26.** భారత ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులను పెంచడానికి ఎప్పుడు వ్యవసాయాభివృద్ధి బోర్డును స్థాపించింది?
1) 1952 2) 1956 3) 1960 4) 1963

**27.** కిందివాటిలో తోట వ్యవసాయ పంటలో భాగం కానిది?
1) తేయాకు 2) రబ్బరు 3) పొగాకు 4) కాఫీ

**28.** ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ఏ సంవత్సరాన్ని 'అంతర్జాతీయ వరి సంవత్సరం' (International Year of Rice)గా గుర్తించింది.
1) 2004 2) 2008 3) 2010 4) 2020

**29.** వ్యవసాయ అనుబంధ విప్లవాల్లో సరికాని జత?
1) పసుపు విప్లవం - నూనెగింజల ఉత్పత్తి
2) రజత విప్లవం - పత్తి, నార పంటల ఉత్పత్తి
3) హరిత విప్లవం - ఆహార పంటల ఉత్పత్తి
4) నీలి విప్లవం - చేపల ఉత్పత్తి

**30.** ఆహార ధాన్యాల ఉత్పత్తిని గణనీయంగా పెంచేందుకు 1960 దశకం మధ్యలో హరిత విప్లవం ప్రారంభమైంది. అయితే దీనికి సంబంధించిన వారిని గుర్తించండి.
1) విలియం గాండే 2) నార్మన్ బోర్లాగ్
3) శ్యామ్ పిట్రోడా 4) ఎమ్.ఎస్.స్వామినాథన్

**31.** కిందివాటిలో ఎస్టేట్ల రూపంలో పండించే పద్ధతిగా దేన్ని పేర్కొంటారు?
1) పోడు వ్యవసాయం 2) మిశ్రమ వ్యవసాయం
3) విస్తాపన వ్యవసాయం 4) తోట వ్యవసాయం

**32.** భారతదేశంలోనే అతిపెద్ద వ్యవసాయ సాగు?
1) పోడు 2) జూమ్ 3) వాత్రా 4) బీర్

**33.** ప్రపంచంలో నూనెగింజల ఉత్పత్తిలో భారతదేశం ఏ స్థానంలో ఉంది?
1) 1వ 2) 2వ 3) 3వ 4) 4వ

**34.** హెవియాబ్రోసిలి, యెన్సిస్ అనేవి అతి ముఖ్యమైన..
1) రబ్బరు చెట్లు 2) కాఫీ చెట్లు
3) పామాయిల్ చెట్లు 4) కొబ్బరి చెట్లు

**35.** కిందివాటిని జతపరచండి.

| పంట | ఆల్కలాయిడ్ |
|---|---|
| i) రబ్బరు | ఎ) కెఫిన్ |
| ii) చెరకు | బి) నికోటినా |
| iii) పొగాకు | సి) సుక్రోజ్ |
| iv) కాఫీ | డి) లేటెక్స్ |
| | ఇ) థేయిన్ |

i ii iii iv — i ii iii iv
1) ఎ బి సి డి 3) డి సి బి ఎ
2) ఇ డి సి బి 4) ఇ డి ఎ బి

**36.** క్రీ.శ.1508లో పోర్చుగీసు వారు భారతదేశంలో ఏ మొక్కను నాటారు?
1) కాఫీ 2) కొబ్బరి 3) రబ్బరు 4) పొగాకు

**37.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.
ఎ) ప్రపంచంలో చెరకును పండించే దేశాల్లో బ్రెజిల్ తర్వాత భారత్ రెండో స్థానంలో ఉంది.
బి) భారత్‌లో ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్ర అత్యధికంగా చెరకును ఉత్పత్తి చేస్తున్నాయి.
సి) పప్పుధాన్యాల ఉత్పత్తిలో మధ్యప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది.
డి) జనుమును ఖరీఫ్ పంటగా మాత్రమే పండించేవారు. అయితే దీని ఉత్పత్తి అత్యధికంగా పశ్చిమ్ బంగ, బిహార్ రాష్ట్రాల్లో ఉంది.
1) ఎ, బి 2) సి, డి 3) ఎ, బి, సి 4) పైవన్నీ

**38.** కిందివాటిలో సరికానిది.
1) వరి తర్వాత గోధుమ ఉత్తర, పశ్చిమోత్తర భారతీయులకు ప్రధాన ఆహారం. గోధుమలో ప్రొటీన్లు, విటమిన్లు, పిండి పదార్థాలు అధికంగా ఉంటాయి.
2) గోధుమ పంట అత్యధికంగా పండించే రాష్ట్రాలు ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్ కాగా తెలంగాణ, అసోం అత్యల్పంగా పండిస్తాయి.
3) పిండి గోధుమను పంజాబ్, హరియాణా; రవ్వ గోధుమను మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఎక్కువగా పండిస్తారు.
4) వరి, గోధుమ తర్వాత జొన్నలు మూడో స్థానాన్ని ఆక్రమించాయి. దీని ఉత్పత్తిలో కర్ణాటక, మహారాష్ట్ర మొదటి, రెండో స్థానాల్లో ఉన్నాయి.

**39.** వనస్పతి ఉత్పత్తిగా, పశుగ్రాసంగా వినియోగించేవి?
1) జనుము గింజలు 2) పత్తి గింజలు
3) కాఫీ గింజలు 4) పామాయిల్ గింజలు

**40.** కిందివాటిని జతపరచండి.

| పరిశోధన కేంద్రం | ప్రాంతం/ రాష్ట్రం |
|---|---|
| i) పొగాకు | ఎ) మైసూర్/కర్ణాటక |
| ii) చెరకు | బి) న్యూదిల్లీ/ దిల్లీ |
| iii) పత్తి | సి) నాగ్‌పూర్/మహారాష్ట్ర |
| iv) మొక్కజొన్న | డి) లఖ్‌నవూ/ఉత్తర్‌ప్రదేశ్ |
| v) సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రిసెర్చ్ | ఇ) రాజమండ్రి/ఆంధ్రప్రదేశ్ |

i ii iii iv v — i ii iii iv v
1) ఎ బి సి డి ఇ 3) ఇ డి బి సి ఎ
2) ఇ డి సి బి ఎ 4) ఇ డి ఎ బి సి

**41.** మిరపకాయలను ఎర్ర మిరియాలని అంటారు. వీటిని అత్యధికంగా పండించే రాష్ట్రాలు ఏవి?
1) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ 2) కర్ణాటక, ఒడిశా
3) మహారాష్ట్ర, తమిళనాడు 4) మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్

**42.** గోల్డెన్ ఫైబర్ (బంగారు పీచు) అని దేనికి పేరు?
1) పత్తి 2) జనుము 3) చెరకు 4) కొబ్బరి

**43.** కిందివాటిలో భిన్నమైన ఉత్పత్తిని గుర్తించండి.
1) నువ్వులు 2) వేరుశనగ
3) ఆముదాలు 4) ఆవాలు

**44.** కిందివాటిలో నగదు పంట?
1) గోధుమ 2) చిరుధాన్యాలు 3) వరి 4) రబ్బరు

**45.** బొప్పాయి పండ్ల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రం?
1) ఉత్తర్‌ప్రదేశ్ 2) మహారాష్ట్ర
3) కర్ణాటక 4) ఆంధ్రప్రదేశ్

**46.** యాలకులు, మిరియాల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రం?
1) కర్ణాటక 2) తమిళనాడు 3) కేరళ 4) ఒడిశా

### సమాధానాలు

1-1 2-4 3-1 4-1 5-2 6-1 7-3 8-1 9-2 10-3 11-1 12-1 13-4 14-2 15-4 16-1 17-2 18-1 19-1 20-3 21-1 22-3 23-2 24-4 25-1 26-4 27-3 28-1 29-2 30-3 31-4 32-2 33-1 34-1 35-3 36-4 37-4 38-4 39-2 40-2 41-1 42-2 43-3 44-4 45-4 46-3.